# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12గురువారం 10 అక్టోబర్ 2024

Digital Edition


# ఓటింగ్ మిషన్స్ లు హ్యాక్ అయ్యాయి

ప్రజా గొంతుక డెస్క్



హర్యానా ఓటమి కాంగ్రెస్ ఆశల్ని ఆవిరి చేసింది. ఖచ్చితంగా గెలుస్తామని అంచనా వేసిన హర్యానాలో బీజేపీ చేతిలో దారుణ పరాజయాన్ని మూటకట్టుకుంది. మొత్తం 90 స్థానాలకు గానూ బీజేపీ 48 స్థానాల్లో, కాంగ్రెస్ 37 స్థానాల్లో గెలుపొందాయి. ఎగ్జిట్ పోల్స్ అన్ని కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. అయితే, దీనికి విరుద్ధంగా షాకింగ్ ఫలితాలు వచ్చాయి. ఈవీఎంలో లోపాలు ఉన్నాయని ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది.

తాజాగా ఈ రోజు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఎన్నికల కమీషన్తో భేటీ అనంతరం కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎం)లు హ్యాక్ అయ్యాయంటూ ఆరోపించింది

తాజాగా ఈ రోజు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఎన్నికల కమీషన్తో తో భేటీ అనంతరం కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎం)లు హ్యాక్ అయ్యాయంటూ ఆరోపించింది. 20 స్థానాల్లో హ్యాకింగ్ జరిగిందని, అందులో ఏడు స్థానాలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలని సమర్పించినట్లు పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా తెలిపారు. మిగతా 13 స్థానాలకు సంబంధించి రీసెర్చ్ పత్రాలను 48 గంటల్లో సమర్పిస్తామని తెలిపారు. పరిశోధనలు పూర్తయ్యే వరకు అన్ని ఈవీళఎంలకు సీటు వేయాలని, భద్రపరచాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు.

కర్నాల్, దబ్వాలి, రేవారీ, పానిపట్ సిటీ, హెూడల్, కల్కా మరియు నార్నాల్లలో హ్యాకింగ్కు సంబంధించిన ఆధారాలను కాంగ్రెస్ సమర్పించినట్లు ఆయన చెప్పారు. ఫలితాలు తమను దిగ్భ్రాంతికి గురి చేశాయని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అందరూ చెప్పారని మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా అన్నారు. పోస్టల్ బ్యాలెట్లో కాంగ్రెస్ ఎల్లప్పుడూ గెలుస్తోందని, అయితే ఈవీఎంలు తెరిచిన తర్వాత ఫలితాలు తారుమారు అవుతున్నాయని హుడా ఆరోపించారు.


# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

ప్రజా గొంతుక డెస్క్



అక్కినేని నాగార్జున న్యాయస్థానానికి వెళ్తే మేమెందుకు స్పందించాలి.. అది పూర్తిగా ఆయన వ్యక్తిగతం అన్నారు తెలంగాణ పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఆంధ్రప్రదేశ్ లోను కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాం అని వెల్లడించారు. ఇక, మంత్రి కొండా సురేఖ.. అక్కినేని నాగార్జున ఫ్యామిలీ వ్యవహారంపై మీడియా ప్రశ్నించగా.. మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు.. నాగార్జున న్యాయస్థానానికి వెళ్తే మేమెందుకు స్పందించాలి.. అది పూర్తిగా ఆయన వ్యక్తిగతం అని కొట్టిపారేశారు..మరోవైపు.. శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవహారం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది.. దానిపై స్పందించబోను అన్నారు మహేష్ కుమార్ గౌడ్.. ఇక, తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాల తొలగింపులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.. చెరువుల్లో భవనాలను నిర్మించడం ఎంతవరకు కరెక్ట్? అని ప్రశ్నించారు.. హైడ్రా పేరుతో కొనసాగుతున్న కూల్చివేతలపై ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదన్నారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. కాగా, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామిని ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్న విషయం విదితమే.. తెలుగు ప్రజలందరి క్షేమం, శాంతి, శ్రేయస్సు కోసం శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహాన్ని కోరుతూ ఈరోజు నా కుటుంబంతో కలిసి పవిత్రమైన తిరుమల ఆలయాన్ని సందర్శించాను. రాజకీయ విభేదాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు రెండూ కలిసి పనిచేయడం చాలా కీలకం అంటూ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు మహేష్కుమార్ గౌడ్.

# సీఎంను కలిసిన మల్లారెడ్డి



ప్రజా గొంతుక డెస్క్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పెళ్లి పనుల్లో బిజీ అయిపోయారు. తన మనమరాలి మ్యారేజ్ నిమిత్తం ప్రముఖులను కలిసి పెళ్లి పత్రిక ఇస్తున్నారు. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులను స్వయంగా ఆహ్వానించారాయన.తాజాగా బుధవారం ఉదయం సీఎం రేవంత్రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్రెడ్డి ఉన్నారు. తన మనమరాలి పెళ్లికి రావాలని కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తన మనమరాలి పెళ్లికి పిలిచేందుకు వచ్చానని, అంతే తప్ప ఇతర కారణాలేమీ లేవని అన్నారు.



# మనం గుడ్ బుక్ పెడుదాం'..

## మాజీ సీఎం కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్

మంచి చేసినవాళ్ల పేర్లను గుడ్బుక్లో నోట్ చేసుకుందామంటూ జగన్ వ్యాఖ్యానించారు. అప్పుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వచ్చినా ఢీ అంటే ఢీ అనేలా ఉంటామంటూ చెప్పుకొచ్చారు. ఇక ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు రావడం సర్వసాధరమణన్న జగన్ కష్టాల నుంచే హీరోలు పుడతారన్నారు. అసలైన నాయకులు పుట్టేది కూడా ఇప్పుడేనని జగన్ చెప్పుకొచ్చారు...వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేష్ తీసుకొచ్చిన రెడ్ బుక్ అంశంపై జగన్ తొలిసారి స్పందించారు. తాజాగా బుధవారం మంగళగిరిలీ వైసీపీ నేతలంతో జరిగిన భేటీలో జగన్ కీలక ఇందుకు సంబంధించిన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెడ్ బుక్ మెయింటేన్ చేయడం పెద్ద పనా.? అంటూ జగన్ ప్రశ్నించారు. మనం గుడ్ పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుదుదామంటూ పార్టీ శ్రేణులకు జగన్ పిలుపునిచ్చారు.మంచి చేసినవాళ్ల పేర్లను గుడ్బుక్లో నోట్ చేసుకుందామంటూ జగన్ వ్యాఖ్యానించారు. అప్పుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వచ్చినా ఢీ అంటే ఢీ అనేలా ఉంటామంటూ చెప్పుకొచ్చారు. ఇక ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు రావడం సర్వసాధరమణన్న జగన్ కష్టాల నుంచే హీరోలు పుడతారన్నారు. అసలైన నాయకులు పుట్టేది కూడా ఇప్పుడేనని జగన్ చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా మంగళగిరలో బలమైన అభ్యర్థి ఉండాలనే ఉద్దేశంతోనే వేమారెడ్డిని ఇన్చార్జ్ గా నియమించామని జగన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. మరి జగన్ తీసుకొచ్చిన గుడ్ బుక్ అంశంపై టీడీపీ శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

# తులం బంగారం ఇవ్వ లే తులం ఇనుము కూడా ఇవ్వ లే

ప్రజా గొంతుక డెస్క్



ఏడాది బతుకమ్మ పండుగలానే లేదని, డిజేలు బంద్ పెట్టారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నేత అల్లావుద్దీన్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, అధికారులు గ్రామాల్లోకి పోతే ప్రజలు కొట్టే పరిస్థితి ఉన్నదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుంది, మహిళలందరికీ రూ.2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, అధికారంలోకి రాగానే అతీలేదు గతీలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. తులం ఇనుము కూడా ఇవ్వ లేదని సెటైర్లు వేశారు. ఇచ్చిన హామీలకు డబ్బులు లేవు గానీ, మూసీకి మాత్రం లక్ష 50 వేల కోట్లు ఖర్చు చేస్తారా అంటూ ప్రశ్నించారు. మూసీ పేరు మీద వందల కోట్లను రాహుల్ గాంధీకి పంపించేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం అయ్యారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయమని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు కేటీఆర్.రైతులకు ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఇదేం కర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలి. బారాబర్ కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులను పట్టుకొని గట్టిగా నిలదీయాలి. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది. హర్యానాలో ఏడు గ్యారెంటీలంటూ మోసం చేయబోయారు. కానీ ఆ మోసాలను గుర్తుపట్టి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలి. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. లేదంటే మీకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పటం ఖాయం. పట్నం నరేందర్ రెడ్డి బేషరతుగా విడుదల చేయాలి. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రైతులు ఆందోళన చేస్తున్నారు” అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఇప్పుడు కేసీఆర్ సీఎంగా లేరన్న బాధలో ఉన్నారని చెప్పారు కేటీఆర్. ఒకవేళ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి రైతు బంధు పైసలు, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు వచ్చేవని చెప్పారు. సెక్యులరిజాన్ని కొనసాగిస్తామని, మనిషిని మనిషిగా చూస్తూ భవిష్యత్‌లోనూ అదే తరహా రాజకీయం చేస్తామని స్పష్టం చేశారు. “మోదీ మమ్మల్ని బెదిరించేందుకు ప్రయత్నించారు. మా చెల్లిని జైల్లో పెట్టారు. అయినా సరే మేము తల వంచలేదు. మోదీతోనే పోరాటం చేశాం. అదే పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుంది. పేదలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే ఉంటాం” అని అన్నారు.

# గడువు ముగిసిన కెమికల్స్ తో, అపరిశుభ్ర

# "ఐస్ క్రీమ్స్ తయారు"

30 రకాల సుమారు రూ.1,05,000/- విలువైన సామాగ్రిని స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ బృందం, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మరియు ఏనుమాముల పోలీసులు

వరంగల్, అక్టోబర్ 09 (ప్రజా గొంతుక):



గడువు ముగిసిన కెమికల్స్ తో, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీమ్స్ తయారు చేసి నిలువ చేస్తున్నట్టు టాస్క్‌ఫోర్స్‌కు అందిన విశ్వసనీయ సమచారం మేరకు ఏ మధు సుదన్, ఏ.సీ.పి టాస్క్‌ఫోర్స్ సూచనల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఐస్ క్రీం లను తయారు చేసి నిలువ ఉంచిన 1, అల్లిపురం శ్రీపాల్ రెడ్డి తండ్రి: నర్సిరెడ్డి, వయస్సు: 41 సం?, కులం: రెడ్డి, వృత్తి: కూల్ టచ్ ఐస్ క్రీమ్స్ కంపెనీ, %=/శీ ఎ.చీశీ%: 46-6-1503/1 బాలాజీ నగర్, ఏనుమాముల, అతని కంపెనీ నుండి 30 రకాల సుమారు రూ.1,05,000/- విలువైన గడువు ముగిసిన కెమికల్స్, వాటితో ఐస్ క్రీం లు తయారు చేస్తోండగా ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్ తో సోధా చేసి, విచారణ నిమిత్తం సామగ్రిని ఏనుమాముల పోలీసుల సమక్షములో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్ కి అప్పగించడం జరిగింది. స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు :

1) గడువు ముగిసిన కెమికల్స్ (12 రకాలు) డబ్ల్యూ/ఆర్ ఎస్- 7750/-

2) గడువు ముగిసిన కెమికల్స్ తో తయారీ చేసిన ఐస్ క్రీమ్ లు (09 రకాలు) డబ్ల్యూ/ఆర్ ఎస్-89,475/-

3) అపరిశుభ్రంగా నిల్వఉంచిన రిటర్న్ చేసిన ఐస్క్రీం లు (9 రకాలు) డబ్ల్యూ/ఆర్ ఎస్ -7775/-

మొత్తం విలువ 1,05,000/-

టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ మధు సుధన్, ప్రజలకు విజ్ఞప్తినగరంలో నకిలీ ఆహార ఉత్పత్తుల విషయంలో నకిలీ, అపరిశుభ్రంగా ఉన్న గడువు తీరిన ఉత్పత్తులను వాడినట్లు సమచారం తెలియజేస్తే వారీ పై టాస్క్‌ఫోర్స్ కటిన చర్యలు తీసుకుంటోంది. అందువల్ల ప్రజలు తమ ఆరోగ్యాన్ని మరియు ప్రత్యేకంగా తమ పిల్లలను కాపాడుకోవడానికి నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మరోసారి తెలిపారు. ఈ ముఠా ను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్ ఫోర్స్ టీమ్ ఇన్స్పెక్టర్ పవన్, ఎస్సై శరత్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి

# సంగిశెట్టి క్రిస్టఫర్ నియామకం.

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన సంగిశెట్టి క్రిస్టఫర్.ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు నిజమైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేంతవరకు తాను పనిచేస్తానని అన్నారు

# మండల కన్వీనర్ గా రెండవసారి గట్టు

# సుధాకర్ నియామకం

ప్రజా గొంతుకు న్యూస్/



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కన్వీనర్ గా రెండవసారి ఎన్నికైన గట్టు సుధాకర్. చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు గట్టు సుధాకర్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల కన్వీనర్ గా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గట్టు సుధాకర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు నిజమైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేంతవరకు తాను పనిచేస్తానని అన్నారు.

# 2700 మంది రికార్డ్ అసిస్టెంట్ లను జే.ఆర్.ఓ లుగా

## రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

లక్ష్మల్ల నరసింహ మౌర్య

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో తెలంగాణ రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ (గతంలో విఆర్ ఏ లు)నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో రెవెన్యూ కొత్త చట్టం రాబోతున్న సందర్భంలో మొత్తం రెవిన్యూ శాఖలో 2700 మంది రికార్డు అసిస్టెంట్లు ఉన్నారని వారందరికీ జే.ఆర్.వోలుగా అవకాశం కల్పించాలని మంత్రి ని కోరారు. వివిధ శాఖలోకి బదిలీ అయిన రికార్డు అసిస్టెంట్లు అందరిని రెవెన్యూ శాఖలోకి తీసుకురావాలని ఇంటర్ విద్యా అర్హత తోటి రికార్డు అసిస్టెంట్ లందరికీ జే ఆర్ ఓ లు గా అవకాశం కల్పించాలని జోనల్ కి విరుద్ధంగా బదిలీలైన రికార్డ్ అసిస్టెంట్లు అందరిని సొంత జిల్లాలకి బదిలీ చేయాలని కోరారు. రికార్డు అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారంపై ప్రభుత్వంతో మాట్లాడగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలంగాణ రికార్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తెలిపారు జనరల్ సెక్రెటరీ లక్ష్మల్ల నరసింహ మౌర్య,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీరాచకొండ నాగలక్ష్మి, కటికల హనుమంతరావు, వంగూరి రామకృష్ణ బి ప్రమీల,జే ప్రగతి,షేక్ జాన్ బీ తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ బీ09 హాలియా




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం :హాలియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ 08.10.2024 రోజునకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం హాలియా ప్రభుత్వఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమచిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ గురువులతో ఆత్మీయతనుపంచుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి,నారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి,సత్యనారాయణరెడ్డి, రమణారెడ్డి,మహమ్మద్ అలీ, చంద్రయ్య పూర్వ విద్యార్థులు ఆర్ వెంకటేశ్వర్లు, వెంకటేష్,పెద్దయ్య,రాంరెడ్డి, శివారెడ్డి,శేఖర్, శ్రీను,విజయ్ శ్రీదేవి,రఫియా,అరుణ, షాకిర,వాజిద, రేణుక ,మంగమ్మ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏ లను వెంటనే

# మంజూరు చేయాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ,ఉపాధ్యాయుల, పెన్షనర్లకు ప్రకటించాల్సిన నాలుగు విడతల కరువు భత్యమును వెంటనే మంజూరు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సిఫారసులను త్వరితగతిన వచ్చేలా చేయాలని తదనుగుణంగా రాష్ట్రంలో విద్యా పాలసీని అమలు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమానమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు .దసరా సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచేలోపు పాఠశాలల్లో స్కావెంజలను నియమించాలని సూచించారు. నూతన పిఆర్సి లో కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తించేలా సిఫారసు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని సూచించారు . ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ .అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే .యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి, కే .అరుణ భారతి ,జిల్లా కోశాధికారి జి .వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్ ,ఎం నాగేశ్వరరావు ,వి రమేష్, బి ఆడం, సిహెచ్ రమేష్ ,డి .లాలు ,కే బాల సైదిరెడ్డి ,కే పాండు రంగా చారి ,కే జ్యోతి ,ఎం .రవీందర్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య ,సభ్యులు టిఏ జనార్దన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ 09: హాలియా



హాలియా : దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హాలియా మున్సిపాలిటీ అంగడి బజార్లో అహల్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు బుధవారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా గురువారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం బతుకమ్మలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లాబోయిన విజయకుమార్, వాసి కర్ల వినయ్ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి, శంకర్, కాకునూరి అయ్యప్ప రెడ్డి, కంసాని వెంకటరెడ్డి, రాహుల్, కోటి, పప్పు, ప్రశాంత్, సరస్వతి, కోటేశ్వరి, అనూష , తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా లక్కపాక ప్రవీణ్

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



మంగళవారం హైదరాబాదులో జరిగిన పీఆర్టీయూ టీఎస్ సమావేశాలలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా లక్కపాక ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగు వేస్తానని ఉద్యోగులకు ఇబ్బందిగా ఉన్న సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పులగం దామోదర్ రెడ్డి సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి తీగల నరేష్, మోతె మండల కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియచేసారు

# పట్నం మహేందర్ రెడ్డి ని కలిసిన కొలను హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసమండలి చీఫ్ విప్ గా పదవి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధమ్మని శ్రావణ్ కుమార్, అవిజే.జేమ్స్ , సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజు శ్రీ సరస్వతీ దేవీ మాతగా భక్తులకు దర్శనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయంలో అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడమే కాకుండా పదిమంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహన అధ్యక్షుడు మండికారి బాలాజీ,అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయి పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నీల శ్రీధర్,ద్యాప అరుణ,కవిత,కామలేకర్ నాగేశ్వర్ రావు, మాధవి, శ్రీధర్ రావు, అనిత,పెంట్యా నాయక్,సుమిత్ర, శివచారి లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. అమ్మవారు సరస్వతి దేవిగా పూజలను అందుకొను సమయాన ఇలా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం సనాతన ధర్మం నేర్పి%శీ%చినదని మండికారి బాలాజీ అన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా దేశభక్తిని దైవ భక్తిని పెంపొందించాలని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి సభ్యులు గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్,అంజనీమాత సేవాసమితి సభ్యులు శివ్వా కృష్ణవేణి, సంగీతాబాయి,సంధ్యా,భూపని చంద్రకళ,మంగమ్మ,దుర్గా బాయి, బీసం అశ్విని,ఓబులశెట్టి హరికృష్ణ,శాంతా బాయి,లలితా,నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ బీసం ఆంజనేయులు,కన్నోజు ప్రతిమ,హైమావతి,సీత,మంజుల,లతా రెడ్డి,కవిత,తదితరులు పాల్గొన్నారు.

# గోమాత సకల సంపదలకు నిలయం

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,పరిగి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):











వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపురం గ్రామంలో జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి,సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య గౌడ్ మరియు వారి కుమారుడు పిఎన్విఎస్ వ్యస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోశాలను ప్రారంభించిన బిజెపి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి చేతుల మీదుగా ప్రారంభించినారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ ప్రాణి ఏదైనా అమ్మ ప్రేమలో ఎలాంటి మార్పు ఉండదని అన్నారు.అందుకేనేమో ఆవును గోమాత అనేదని కొనియాడారు. గోమాత అంటే జీవి కాదు. నాలుగు కాళ్ళ మీద నడిచే ధర్మం గోమాత శోకిస్తే భూమాత శపిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రకృతిమాత పగబట్టి మనల్ని శిక్షిస్తుందని మన పూర్వికులు గోవును గోమాత అని స్తుతించేవారని తెలిపారు. గోమాతను గొప్ప సంపదగా భావించి ఎంచుకోని వారు దైవంగా ప్రార్థిస్తూ వచ్చారని సూచించారు. గోమాతను 'పూజిద్దాం' గోమాతను 'పోషిద్దాం' మన సంస్కృతిని కాపాడుకుందామని హితవు పలికారు. దీని మూలంగానే ప్రకృతి సమాజంలో మనం సర్వశుభాలు పొందుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భాస్కర యోగి,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి,జిల్లా నాయకులు డాక్టర్ జానకిరామ్ చౌహన్,పరిగి బిజెపి నాయకులు, కుల్కచెర్ల మండల అధ్యక్షులు సూర్యకాంతం,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,బీజేపీ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీదేవిగా నేడు దుర్గమ్మ దర్శనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
బంగారు వీణతో భక్తులకు చదువుల తల్లి సాక్షాత్కారం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల చిన్న ఇంద్రకీలాద్రి, ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా గల శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిస్తున్నారు. ఈరోజు బాల బాలికలకు అక్షరాభ్యాస పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 7వ రోజైన బుధవారం (ఆశ్వయుజ శుద్ధ సప్తమి) నాడు చిన్న ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మ శ్రీసరస్వతీదేవిగా దర్శనమిస్తుంది. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రానికి శరన్నవరాత్రుల్లో ఎంతో విశిష్టత ఉంది. అందుకే ఆశ్వయుజ శుద్ధ సప్తమి నాడు చదువుల తల్లిగా కొలువుదీరే దుర్గమ్మ. త్రిశక్తి స్వరూపిణి నిజస్వరూపాన్ని సాక్షాత్కారింపజేస్తూ శ్వేత పద్మాన్ని అధిష్టించిన దుర్గామాతా తెలుపు రంగు చీరలో బంగారు వీణ, దండ, కమండలం ధరించి అభయముద్రతో సరస్వతీదేవిగా భక్తులను అనుగ్రహిస్తుంది. ఈ రోజున అమ్మవారికి గారెలు, పూర్ణాలను నైవేద్యంగా సమర్పిస్తారు.

# ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

బాలానగర్ ప్రజా గొంతుక



బాలానగర్ లోని అంబెడ్కర్ భవనంలో ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘము ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....బతుకమ్మ పండుగ అంటేనే ఆడపిల్లల పండుగ బతుకమ్మ అంటే మా అడపిల్లనను బతకనివ్వండి అని అన్నారు. ఆడ పిల్లలను పుట్టనిద్దాం, బతుకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని మాట్లాడారు. మహిళలు లేనిదే సమాజమే లేదని, అలాంటి మహిళలను భూమి మీద అడుగు పెట్టకుండానే ఆడపిల్ల అని భూమి మీదికి రాకుండా చేస్తున్నారన్నారు.అందుకే దేశంలో రోజురోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గుతూ వస్తుందని ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలని అన్ని రంగాలలో ముందుకు నడిపించాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ముందుకు నడవాలని మహిళా సోదరీమణులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయ, మంజుల, పద్మావతి, రుక్మిణి, సోమలత, సుహాసిని, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. పద్మశాలి మహిళలతో కలిసి అమ్మవారికి వడిబియ్యం పోశారు, బతుకమ్మలు ఆడారు. ఈ నెల 11వ తేదీన జరిగే బతుకమ్మ సంబరాలకు మహిళలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో అనురాధని శాలువతో ఘనంగా సన్మానించారు. మహిళలతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, కోట కిషోర్, ధనరాజ్, రాములు మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, గీత, హైమావతి, కల్యాణి, నిర్మల, ప్రశాంతి, రాజేశ్వరి, బాలకిష్టమ్మ, జంగమ్మ, తిరుపతమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# టీ.టీ.డీ వేద మూర్తుల ఆశీస్సులు అందుకున్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ ఒక్షిత్ ఎంక్లేవ్.....నాలుగు వేదములచే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన స్వామివార్లు... బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,నిజాంపేట్ కార్పొరేటర్ సుబ్బారావు తదితర నాయకులకి ఆశీర్వచనాలు అందించారు.

# ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి

జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




ప్రజా పాలనలో మహిళలకు పెద్ద పీటంతో సప్పండ వర్గాలకు 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు గ్రామంలో ప్రజా పాలన ప్రభుత్వం ద్వారా అందించిన మహాలక్ష్మి పథకం ద్వారా మంజూరైన 500 వందల రూపాయలకె గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శి ముత్యం అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో మహిళలకు ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే 6గ్యారంటీలను ఒక్కొక్కటి అమలుపరుస్తూ అందులో మహిళలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ బొంత జగన్,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొంత బాలకృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పేరుముల మల్లయ్య,సైదులు,రాములు,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్క రామాంజనేయులు,పురం సురేష్, శ్రీనివాసులు, రమేష్,మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు కృతజ్ఞతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు సింగల్ ఫేస్ మోటార్లను ఇప్పించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి మాచారం గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# బహుజనులు తమ ఓటు తామే వేసుకుంటే రాజ్యాధికారం బహుజనులదే

ఘనంగా మాన్యవర్ కాన్షిరాం గారి 18వ వర్ధంతి సభ
కాన్షిరాం గారి పని విధానంతోనే బహుజన రాజ్యాన్ని సాధిద్దాం ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం గారి 18వ వర్ధంతి సందర్బంగా జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాల్ లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసి మెంబర్ నీర్మాల రత్నం,జిల్లా ఇంచార్జ్ బస్వాగల్ల సిద్దయ్య పాల్గొని కాన్షిరాం గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో రాజకీయ అధికారమనేది మాస్టర్ కీ అని 85 శాతంగా ఉన్న బహుజనులు తమ ఓటు తామే వేసుకుంటే రాజకీయ అధికారం హస్తగతమౌతుందని చెప్పిన అంబేద్కర్ సిద్ధాంతాన్ని విపులికరించిన తాత్వికుడు . కేవలం ఒక పెన్ను సహకారంతో దోపిడి మనువాద ఆధిపత్య కుల రాజకీయాలను గంటలకొద్ది బోధించగలిన అధ్యాపకుడు,అపార జ్ఞాపక శక్తితో మన పితామహుల జీవిత ఉద్యమ నేపథ్యాన్ని వేలాది సభల ద్వారా,లక్షలాది మంది బహుజనులను ఉత్తేజపరుస్తూ మాట్లాడిన మహోపన్యాసకుడు మాన్యశ్రీ కాన్షీరాం గారు అని కొనియాడారు. అంబేద్కర్ గారు నడిపిన ఉద్యమ రథాన్ని ముందుకు నడిపిన కాన్షిరాం గారి పని విధానంతోనే బహుజన రాజ్యం సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం,జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య,జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల అర్జున్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్,పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్,పాలకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు వేల్పుకొండ కుమారస్వామి,జనగామ అసెంబ్లీ ఉపాధ్యక్షులు తాండ్ర అఖిల్,జనగామ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తాండ్ర సిద్దులు,పాలకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చింత గణేష్,జనగామ అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఇనుముల శిల్ప,నాయకులు చింత ప్రసాద్,కొండ్రా మల్లేష్,గుండె ఉదయ్,గందమల్ల నవనీత,తాండ్ర లావణ్య,చిలుముల లత,శ్రీకాంత్, నరబోయిన రాజు,సంకినేని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలేశ్ భౌతిక దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ఈ నెల 4వ తేదీన ఉగాండాలో సెక్యూరిటీ గార్డు జరిపిన కాల్పులలో జనగామ గిర్నిగడ్డ కు చెందిన ఇటిక్యాల తిరుమలేశ్ (41) భౌతిక దేహానికి జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ఉగాండా దేశంలో మృతిచెందిన ఇటిక్యాల తిరుమలేశ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తిరుమలేశ్ కుటుంబానికి ఎక్సిగ్రేషియా ని ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తిరుమలేశ్ పిల్లల చదువు కోసం అవసరం అయితే పూర్తి బాధ్యత తీసుకుంటాను అని హామీ ఇచ్చారు. అంత్యక్రియల నిమిత్తము ఆర్థిక సహాయం అందజేశారు. తిరుమలేశ్ భార్య సునీత,తల్లి కిష్టమ్మ,తమ్ముడు చిన్న కొడుకు కుతురులని ఎంఎల్ఏ ఓదార్చి ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్,ముస్త్యాల చందర్,బిఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్ కుమర్,మసి ఉర్ రహమాన్,ఉల్లెంగుల సందీప్, రాజుకుమార్,మునిగే రవి, పానుగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్ (తెలుగు టీచర్)గా ఉద్యోగం సాధించిన దగ్గుల భార్గవి

వరుసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు
ప్రజాగొంతుక,చౌడాపూర్:



మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన దగ్గుల భార్గవి వరుసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అయింది. గత 2 నెలల కిందటనే గురుకుల టీచర్ గా ఉద్యోగం పొంది పాల్మాకులలో ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తూ ఈ మధ్య లోనే కేజీబీవీ టీచర్ గా సెలెక్ట్ అయింది. ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్ తెలుగు టీచర్ గా ఉద్యోగం సాధించి అందరికి ఆదర్శంగా నిలిచింది. చిన్న తనంలో నే తండ్రిని కోల్పోయి తల్లి కోరిక తో కష్టపడి చదివింది. మరికల్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుల కొరత కారణంగా ఎలాంటి వేతనం తీసుకోకుండా విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధించారు. భార్గవి కి వెంకటేష్ తో వివాహం అయింది. ఇద్దరు ఆడ పిల్లలు,ఒక కుమారుడు. పేదింటి ఆడపడుచు వరుసగా మూడు ఉద్యోగాలు సాధించినందుకు కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

ఆడి-పాడిన మహిళా కాంగ్రెస్ నేతలు
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఈ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలకు గాజులు, పండ్లు, పూలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల వాయినంగా అందజేశారు. తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా భావించి ఆడబిడ్డలు జరుపుకునే పండుగ బతుకమ్మను ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ పూల జాతరకు కాంగ్రెస్ మహిళలు పెద్దఎత్తున వచ్చి పాల్గొని ఆడి, పాడారు. ఆద్యంతం వైభవంగా జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సంబరాలు మహిళల కొలాటాలతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి శివ-రేణుక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొడం రజిత, మహిళా విభాగం నాయకురాల్లు కడారి తిరుమల, మల్లీశ్వరి, మంద మంజుల, పుల్ల రాధ, చిదిరాల సునిత, సొల్లు సునిత, యండి కరీమా, తోటస్వప్న, రజిత స్వరూప, రిబ్కా, హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లు బాబు, సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు, ఉప్పు శ్రీనివాస్ పటేల్, తాళ్ళపెల్లి రమేష్, ఎర్ర రవీందర్, గంట కిరణ్ రెడ్డి, యండి షాధిక్, యండి రియాజ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మతల్లినిదర్శించుకున్నకార్పొరేటర్రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



కుత్బుల్లాపూర్, గాజుల రామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయ అవరణ లో పోచమ్మ తల్లి దేవాలయం వద్ద దుర్గాష్టమి కి ఒకరోజు ముందు ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరం కూడా బుధవారం నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారినీ దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని కాంట్రాక్టర్లు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో బిఆర్ఎస్ మండల కమిటీ ఎన్నిక .. పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక త్వరలోనే జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి అన్నారు బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు వారం రోజుల క్రితం ధర్వేశిపురం లో కొంతమందితో అధ్యక్షుని ఎన్నుకున్నట్లు పత్రికలు రావడంతో ఆయన ఖండించారు త్వరలోనే ఎమ్మెల్సీ కోటిరెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుని నూతనంగా ఎన్నుకోనున్నట్లు వివరించారు అప్పటివరకు నాయకులు కార్యకర్తలు సమిష్టిగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొజ్జయ్య ,కురుమారెడ్డి, వడిత్య నాగరాజు, సైదిరెడ్డి ,వేముల యాదయ్య ,జాల మల్లేశం, అయితగోని కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం మల్లేష్ ని ఘనంగా సన్మానించిన సుశ్రుత గ్రామీణ వైద్యులు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం నిర్వహించారు . సుశ్రుత గ్రామీణ వైద్యులు , జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ కి భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి , ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ కి హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంట లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ , స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ , పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో , స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ ని అవార్డు కు సంబంధించిన సర్టిఫికెట్ మరియు మెడల్ అందుకున్న గుర్రం మల్లేష్ మా సుశ్రుత గ్రామీణ వైద్యుడు అని చెప్పుకోవడానికి చాలా గర్వంగా సంతోషంగా ఉందని అన్నారు . సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున శుభాకాంక్షలు తెలుపుతూ ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని మనసుపూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు . భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించి నా ఎదుగుదలకు వెన్నుముక లాగా వున్న సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు , జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్ , సుశ్రుత గ్రామీణ వైద్యులు రవి కిరణ్ , ఎల్లారెడ్డి , శ్రీనివాస్ , దేవదాస్ , నాగరాజు , శ్రీనివాస్ , నరేందర్ , శ్యామ్ బాబు , అత్రి , నరేందర్ , నర్సింహ , మధు , అచ్చయ్య , లక్ష్మణ్ , స్వామి , శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# నూతన గ్రంథాలయ చైర్మన్ ను సన్మానిచ్చిన మద్దికుంట బండి ప్రవీణ్.

ఓ బి సి. సెల్. మండల కాంగ్రెస్ అధ్యక్షులు. బండి ప్రవీణ్.
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ ). అక్టోబర్. 09.24.



కామారెడ్డి జిల్లా నూతన చెర్మెన్ గా ఎన్నికైన మద్ది చంద్రకాంత్ రెడ్డి ని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పుట్నాల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కామారెడ్డి టౌన్ ఓ బి సి సెల్ అధ్యక్షులు కడెం ప్రవీణ్ మరియు రామారెడ్డి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి ప్రవీణ్ బి బి సి సెల్ సోషల్ మీడియా భాస్కర్ కలిసి సన్మానించడం జరిగింది.

# స్ఫూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

సరస్వతి అవతారంలో దుర్గ మాతాకీ ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వాహకులు
ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడపూర్ మండల కేంద్రంలో



స్ఫూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి ఏడవ రోజు సరస్వతి అవతార రూపంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.నరేష్,పాల చెన్నయ్య,పాల చెంద్రయ్య, కమిటీ సభ్యులు వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్,పురోహితులు ప్రదీప్ కుమార్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాన్యవర్ కాన్షిరాం 18వ వర్ధంతి చేయడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ అక్టోబర్ 9



కాన్సిరాం పంజాబ్ రాష్ట్రంలోని రోపర్ జిల్లాలో 1934 సంవత్సరం మార్చ్15 తారీఖున జన్మించాడు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినాన్ని జరుపుకోవాలని భావించిన దళిత ఉద్యోగిపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన యాన్ హిలేషన్ ఆఫ్ క్యాస్ట్ అనే పుస్తకాన్ని చదివిన తర్వాత ఆయన ఇదే దిశగా పురికొల్పబడిందని ఆయన అభిమానించేవారు అభిప్రాయపడుతున్నారు అంబేద్కర్ మరియు తత్వశాస్త్రం నుండి బలంగా ప్రేరణ పొందారు మాయావతి ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నప్పుడు ఆమెను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయడం జరిగింది సాంఘిక అసమానతలు అంటరానితనం కుల పీడన మత ఘర్షణలు శూద్ర అతి శూద్రుల పేర్ల చేత పేదరికంతో ప్రజలు హింసించబడుతున్న వేళ అనేక వివక్షలకు దారి తీసిన నేపథ్యంలో బానిస విముక్తి నుంచి అక్షరాస్యత వైపు నడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే సాహు మహారాజ్ అంబేద్కర్ నారాయణ గురువు పెరియార్ భాగ్యరెడ్డి వర్మ లాంటి ఉద్యమకారులు చేసిన ఉద్యమాల పట్ల దేశంలో ఎన్నో చారిత్రక మార్పులకు దారి తీసింది బహుజన మహాత్ముల బాటలో నడిచిన మరో మహానుభావుడు భారతదేశ చరిత్రలో మరో చారిత్రక మలుపు తెప్పిన మరో గొప్ప నాయకులు బహుజన లోకం ఒకటైతే రాజ్యాధికారం వస్తుందని బహుజన సమాజ్ పార్టీ స్థాపన ద్వారా నిరూపించిన ఏకైక వ్యక్తి బోధించు సమీకరించు పోరాడు సిద్ధాంతానికి నిదర్శనంగా 1983 మార్చ్ 15న ఢిల్లీ నుండి బయలుదేరి ఏడు రాష్ట్రాల గుండా వంద సైకిళ్లతో నలబై రోజులలో 4200 కిలోమీటర్లు ప్రయాణించి ప్రజలను బహుజన ఉద్యమం వైపు మరల్చిన గొప్ప వ్యక్తి కాన్సిరాం అక్టోబర్ 9, 2006 సంవత్సరంలో తొలి శ్వాస విడిచారు.ఈ కార్యక్రమంలో, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య ,డి.ఎస్.పి మండల అధ్యక్షుడు పసుల శ్రీనివాస్ మల్కయ్య, సిఐటియు జిల్లా నాయకులు పకీరయ్య, చేన్నాయపల్లి వెంకటయ్య, హస్నాబాద్ వెంకటయ్య, వెన్నచేడ్ బసప్ప, జిన్నారం తండా లోకేష్, గుండాల ఆంజనేయులు, నాయక్, జొల్లు పెద్ద చెన్నయ్య, వేపూరి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ. ఎస్సి ఎస్టీ లము ఎంత మాకు ఎంత రిజర్వేషన్.

ఇదేం న్యాయం బీసీ ఎస్సి ఎస్టీ సంఘాల %జుఔ%. రిజర్వేషన్ పై మండిపాటు.
మేమెంతో మాకు అంత.
విద్య ఉద్యోగలలో జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలి..
రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు....
రిజర్వేషన్ అమలు తీరు పై రౌండ్ టేబుల్ సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది.
భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ ). అక్టోబర్. 09.24.




సందర్భంగా వక్తలు %జుఔ% రిజర్వేషన్లు అగ్రవర్ణ పేదలకు మాత్రమే అమలు చేయాలి.కానీ 6 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికంగా అమలు చేస్తున్నారో ప్రభుత్వలు ప్రకటించాలి.ఎందుకంటే గత కొన్ని సంవత్సరాలు బిసి సమగ్ర కుల గణన చేసి రిజర్వేషన్ అమలు చేయాలని ఉద్యమాలు చేస్తుంటేఅగ్రవర్ణ పేదలు ఐదు శాతం ఉన్న వాళ్లకి 10 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ జనాభా 55 శాతం కన్నా ఎక్కువగా ఉంటే వారికి అమలు చేయాల్సిన రిజర్వేషన్లు అమలు చేయకుండా 27 శాతాన్ని అమలు చేసి బిసి కులాలకు సరైన న్యాయం చేయకుండా ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు.%జుఔ% రిజర్వేషన్ వల్ల కానిస్టేబుల్, డీఎస్సీ, ఎంబిబిఎస్ తదితర జాబు లలో బీసీ విద్యార్థులు చాలా నష్టపోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గారు బీసీల రిజర్వేషన్ అమలు చేయాలని చెప్పవలసిన వారు బీసీలకు వచ్చే రిజర్వేషన్లలో %జుఔ% రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టులో కేసు వేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లతో గెలిచిన మీరు వారికి ద్రోహం చేస్తున్నారని హెచ్చరించారు.బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే బీసీల రిజర్వేషన్లను గండి కొట్టాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది.అని అన్నారు. ఆనాడు మండల్ కమిషన్ ప్రతిపాదనలు అమలు చేయకుండా ఉండడం వల్లనే బీసీలు విద్య, వైద్యం, ఉపాధికి, రాజకీయంలు దూరం అయ్యేలా చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వాలు ఇప్పుడైనా ఆలోచించి %జుఔ% రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వాలన్నారు. దీనిపై అన్ని బహుజన సంఘాలను కలుపుకొని కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి గారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.బిసిలకు న్యాయం చేసే వరకు ఉద్యమం చేస్తామని ఉద్యమాల పురిటిగడ్డ కామారెడ్డి మరో ఉద్యమానికి పురుగు పోసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, బామ్ సేఫ్ రాష్ట్ర కార్యదర్శి దుబాయ్ నరేందర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగలి వెంకటి,జిల్లా అధ్యక్షులు యదన్న,బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధిరాములు, జేఏసీ కన్వీనర్ జగన్నాథం, అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి గంగారం, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు శివరాములు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమన్న, ధర్మ సమాజ పార్టీ జిల్లా కన్వీనర్ బోలేష్, అరవింద్, డిటియు జిల్లా అధ్యక్షులు అశోక్, శంకర్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజయ్య. భోగిడే సాయిలు, సురేందర్, సంగయ్య, లక్ష్మణ్, అర్బస్ ఖాన్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా బీజేపీ సభ్యత నమోదు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ప్రతి పోలింగ్ బూత్ లో 100 సభ్యత్వం చేయాలని సూచనతో ఈరోజు జమ్మికుంట మండలంలోని బిగిరి షరీఫ్ గ్రామంలో గ్రామంలో148, 149 పోలింగ్ బూతుల్లో బూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వం చేయడం జరిగింది.ఈ సభ్యత నమోదు కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేంద్ర పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టే పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలకు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు రాచపల్లి సుధీర్, తిక్క శేఖర్, బి జె వై ఎం నాయకులు కైలాసకోటి గణేష్ లు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ,రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్09:హైదరాబాద్




భారతీయ జనతా పార్టీ,రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా :బిజెపి గిరిజన గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి ,ఆఫీస్ సెక్రటరీ బర్మవత్ రమేష్ నాయక్ ,అధికార ప్రతినిధి గోవిందు ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు నిధులు స్వాహా.అనుముల తహసిల్దార్ జయశ్రీ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్09: హాలియా



తహసిల్దార్ జయశ్రీ అరెస్ట్, రిమాండ్.14రోజుల రిమాండ్ తరలింపు.గతంలో హుజూర్నగర్ తాసిల్దారుగా పనిచేస్తూ కుంభకోణానికి పాల్పడ్డ తాసిల్దార్, ప్రస్తుతం నల్లగొండ జిల్లా అనుముల తాసిల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ.ధరణి ఆపరేటర్ జగదీష్,అరెస్ట్ రిమాండ్హుజూర్నగర్, బూరుగడ్డ రెవిన్యూ పరిధిలో 36.23 ఎకరాలకు ధరణి ద్వారా పాసుపుస్తకాలు పొంది రైతుబంధు నిధులు స్వాహా.రూ.14,63,004 లక్షల రైతుబంధు నిధులు మింగిన తహసిల్దార్, ధరణి ఆపరేటర్.ధరణి ఆపరేటర్ జగదీష్ బంధువుల పేరిట 2019 పట్టాదారు పాసుబుక్కులు జారీ చేసిన తహసిల్దార్ జయశ్రీతహసిల్దార్ పట్టాదారులు 50-50 రేషియోలో రైతుబంధు నదులు పంచుకున్న వైనం.తహసిల్దార్ పై 420,406,409,120(బి),468,467 ఐపిసి సెక్షన్ల క్రింద కేసు నమోదు..

# పెండింగ్ లో ఉన్న ల్యాండ్ ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తులు పరిష్కారం చేయాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి (కరుణాకర్ )అక్టోబర్. 09.24.






పెండింగ్ లో ఉన్న ల్యాండ్ రెగ్యులేషన్ పథకం క్రింద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రెవిన్యూ, పంచాయతీ, నీటి పారుదల శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్ర పర్యటనలు చేసి ఆయా భూములను సర్వే నెంబర్ ల వారీగా పరిశీలించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే వారంలో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అప్పటి లోగా క్షేత్ర పర్యటనలు చేసి ఇంప్రూవ్మెంట్ కనబరచాలని తెలిపారు. మండలాలు, మున్సిపాలిటీ లో వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ సి.ఈ. శ్రీనివాస్, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, %ఱబజూా% , మండల పరిషత్ అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈఈ లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలను ప్రజల్లో ఉండి తింపికొట్టాలి

జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

కామారెడ్డి /రామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి.అక్టోబర్ 9(కరుణాకర్ )



కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో పడవద్దని, కష్టపడ్డ వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని బుధవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అధిష్టానం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించేలా కృషి చేస్తామని, అధిష్టానం కష్టపడ్డ పార్టీ నాయకులను, కార్యకర్తలను గుర్తించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేసిందని, కార్యకర్తలు ప్రభుత్వ పథకాల అమలును ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేలా కృషి చేయాలని సూచించారు. ప్రతిపక్షాల నిరాధార విమర్శలను గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు తింపి కొట్టాలని సూచించారు. కార్యక్రమంలో రామారెడ్డి ఇసన్నపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మోత్కూర్ గ్రామంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

బోనమ్మ ఆలయంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాల భాగంగా సరస్వతి దేవి అవతారంలో భాగంగా అక్షరాభ్యాసం

దేవాదాయ కమిటీ చైర్మన్, కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ







కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండలం మోత్కూర్ గ్రామంలో దేవాదాయ కమిటీ చైర్మన్, కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ చేతుల మీదుగా గ్రామంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రామ దేవత బోనమ్మ ఆలయంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సరస్వతి అవతారంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజ చేసి గ్రామంలోని చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేయించి తీర్థ ప్రసాదాలు అందించినారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్రీకాంత్,మేడిశెట్టి మల్లేష్,వారాల భాస్కర్,గెరిగెంటి కృష్ణయ్య,కటికే మల్లేష్,ఆనంద్,లింగయ్య,దోమ నర్సింలు,మోగులయ్య,జనగామ మల్లేష్,జీడి శంకరయ్య,సీత్య నర్సింలు,అమర్నాథ్ రెడ్డి,శివ కుమార్,రాఘవేందర్,చంద్ర శేఖర్, యాదయ్య,చెన్నకేశవులు, సారంగి,అంజిలయ్య,

వెంకటయ్య,యాదగిరి,రవి కుమార్,శివప్రసాద్,నరేష్,నర్సింలు,ఆంజనేయులు, దేవాదాయ కమిటీ సభ్యులు,చిన్నారుల తలిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీవాసవికన్యకాపరమేశ్వరి మాతానుసరస్వతి దేవిగాఘనంగాఅలంకరణ..





రావూరి సురేష్ కుమార్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్,పట్టణంలోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరిఆలయంనందుదేవి శరన్నవరాత్రుల్లోభాగంగా(ఏడవరోజు)ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షుడు రావూరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు,మూలా నక్షత్రంసందర్భంగాశ్రీకన్యకాపరమేశ్వరిఅమ్మవారినీశ్రీసరస్వతిమాతాగాఘనంగాఅలంకరించారు.ప్రాతఃకాలంనుంచిఅమ్మవారికిఅభిషేకాలు,పె ాామాలు మరియు మహిళలందరూ కూడా ఒడిబియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.సాయంత్రంపెద్దసంఖ్యలో మహిళలందరూ ఒడిబియ్యంకార్యక్రమంలో పాల్గొని ఘనంగా పూజలునిర్వహించారు.ఈఒడిబియ్యంకార్యక్రమంలోపాల్గొన్నమహిళలకు దేవస్థానం కమిటీ తరఫున రాజారాజేశ్వరి దేవి మాతాకు(సరస్వతి దేవికి)గాజులఅలంకరణ చేసి, వచ్చినటువంటి మహిళలందరికీగాజులు ఇవ్వడం జరిగింది.పూజఅనంతరంభక్తులకు,ఆలయకమిటీతరఫునతీర్థప్రసాదవితరణలుఘనంగానిర్వహించారు.ఆర్యవైశ్యసంఘమహిళలుపెద్దసంఖ్యలోఏ ాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేశారు.ఈ,సందర్భంగాఅధ్యక్షుడురావూరిసురేష్,కుమార్,మహిళలందరికీధన్యవాదాలుతెలియజేశారు.

# ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రార్థించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి అవతారంలో ఉంటూ విద్యాబుద్ధులు ప్రసాదించే తల్లిగా పూజలందు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అర్కల అనంతస్వామి, స్థానిక బస్తీ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ భవిష్యత్తు కొరకు ప్రతి మహిళా కష్టపడాలి.

## జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. (కరుణాకర్ )అక్టోబర్. 09.24.




కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ప్రతీ మహిళా కష్టపడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. బతుకమ్మ కార్యక్రమంలో మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ మహిళా సంఘాలకు కలెక్టర్ బహుమతులను అందించారు. మొదటి బహుమతి బిక్కునూర్ మండలం మహిళా సంఘం, ద్వితీయ బహుమతి మాచారెడ్డి మండలం మహిళా సంఘం, తృతీయ బహుమతి సదాశివ నగర్ మండలం మహిళా సంఘం లకు బహుమతులు సాధించారు. ఈ వేడుకల్లో 10 మండలాలు నుండి సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహిళలతో బతుకమ్మ ఆట్లు ఆడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బతుకమ్మ పాటలు, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి.పి.ఒ. రాజారాం, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు రాజమణి , డి.పి.ఎం. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న నీటి పారుదల సహాయకులకు ధ్రువీకరణ పత్రాలు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి





ఈనెల 4 నుండి నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు అంతర్గత మిషన్ భగీరథ శాఖ నిర్వహిస్తున్న గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా తరగతులు బుధవారం ముగియడంతో శిక్షణ పూర్తి చేసుకున్న గ్రామ మంచినీటి సహాయకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ ఎం బి ఇంట్ర నగేష్, ఏ ఈ ఈ ధనుంజయ్, జూనియర్ అసిస్టెంట్ ఎంబి ఇంట్ర శ్రీనివాసులు,మంచినీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిటి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించిన చింతల గారి శ్రీనివాస్



ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన చింతల గారి శ్రీనివాస్ ఎస్జిటి ఉపాధ్యాయుడుగా ఉద్యోగం సాధించడం జరిగింది.శ్రీనివాస్ ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ,కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# అన్నదానం మహాదానం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహాదానమని అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని, దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నదానం దాత కోల నాగరాజు అరుణ దంతపతుల ఆధ్వర్యంలో 25 వార్డులోని చంద్రన్న కుంట, ముత్యాలమ్మ బజార్ నందు ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద 15వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అన్నదాన ప్రసాద వితరణ చేశారు.అమ్మవారు ప్రజలందరికీ ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై చలసాని రాజీవ్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, దుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మోర నరేష్, నసీం, రామకృష్ణ, రాహుల్, పి, సాయి, కే, సాయి, వి, సాయి, కె, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయం ప్రారంభం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, బుధవారం



ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అన్ని ఏర్పాట్లతో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తహశిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జై దుర్గ భవాని మండపంలో అక్షరాభ్యాసం అన్నదానం

పుస్తకాలు, పెన్నులు చిన్నారులకు పంపిణీ చేసిన కమిటీ సభ్యులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు











ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్,అక్టోబర్ 09 పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో బుధవారం ఏడవ రోజు జ్ఞాన సరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మహాదేవ శర్మ మంత్ర ఉచ్చరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి దొంతమల్ల లావణ్య శ్యామ్ దంపతులు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అలాగే పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆ దంపతులు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాలనీలోని మహిళలు, యువతులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. మహిళలందరూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ చేతపట్టి డీజే బతుకమ్మ పాటలతో కాలనీలో మహిళలందరూ నృత్యాలతో సందడి వాతావరణం లో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, దొంతమల్ల రమేష్, శ్యామ్ కుమార్,వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, వేల్పుల పోచమ్మ, దొంతమల్ల ఉషారాణి, వనపర్తి ప్రశాంతి, ఈరవేణి స్వరూప, పిల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి లో హిందూసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి /సదశివానగర్. ప్రజాగొంతుక. అక్టోబర్. 09.24.



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో హిందూసేన దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ముందుక దుర్గామాత వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి దుర్గామాతను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హిందూ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పట్టణంలోని జీవీ వి గార్డెన్లో బుధవారం నాడు సూర్యాపేట పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. గతంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పట్టణ ఎలక్షన్లు ఓటింగ్ ద్వారా నిర్వహించి కమిటీ వారికి బుధవారం నాడు ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం చేసి నియామక పత్రాలు అందించారు. సూర్యాపేట పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొక్కుల శేఖర్ ప్రధాన కార్యదర్శిగా కూకుంట్ల శంకర్ కోశాధికారిగా రాపర్తి మహేష్ గౌడ్ లను ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పట్టణం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం కమిటీ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ వ్యవస్థాపన అధ్యక్షులు సందాల కాశీరత్నం , తాటి రవీందర్ ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చంద్రశేఖర్ , నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, నల్గొండ లక్ష్మణ్ ,రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ , సిద్ది శ్రీకాంత్, గన్నోజ హరినాధచారి, గుణగంటి సురేష్ గౌడ్, సాయి రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు కొచ్చర్ల రవి, మాజీ కార్యదర్శి నజీర్, , గుమ్మడవెల్లి శ్రీనివాస్ గీత చంద్రశేఖర్ ఫ్రీ లైన్స్ అసోసియేషన్ శ్రీధర్ గారు ప్రభాకర్ రెడ్డి ,పాషా, జానయ్య, కస్తూరి శీను, లక్ష్మీనారాయణ, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, రెడ్ ఇన్ ల్యాబ్ శ్రీను, మిక్సింగ్ పాషా, రాము , రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బండారి క్రాంతి గారి జన్మదినం సందర్భంగ చండికామాత ఆలయంలో ప్రత్యేక పూజలు.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 09 :**

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ కుమారుడు బండారి క్రాంతి జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా వెళ్లి చండి గ్రామంలో కొలువుదీరిన చండీకామాత ఆలయంలో వేద పండితుడు పంతులు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు కుంకుమ అర్చనలు అమ్మవారికి నిర్వహించడం జరిగింది. అలాగే ఈరోజు దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు సరస్వతి రూపంలో అమ్మవారు దర్శనమివ్వడం జరిగింది అలాగే బుక్స్ పెన్ను పెన్సిల్లు పలకలు ఆ ఆలయం దగ్గర పంపిణీ చేయడం జరిగింది ఆ అమ్మవారికి పూజలు నిర్వహించి మన గ్రామంలో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు బాగా పండాలని ఆ అమ్మవారి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండీ గ్రామ ప్రజలు మరియు ఇతర గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో కుటుంబ కార్డుల జారీ కోసం నిర్వహించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు వివరాలను ఆన్ లైన్ లో పకడ్బందీగా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి మున్సిపల్ నూతన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ప్లాట్ల ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ వివరాలు, ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలట్ ప్రాజెక్ట్ ఆన్ లైన్ ఎంట్రీ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణ కోసం వచ్చిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రెవెన్యూ నీటిపారుదల శాఖ ,టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో అర్హులైన లేఔట్, ఓపెన్ ప్లాట్ లక్ క్రమబద్ధీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని , సంబంధిత దరఖాస్తుదారులతో ఫోన్ ద్వారా గాని లేదా నేరుగా సంప్రదించి ఎల్.ఆర్ఎ.స్ క్రమ బద్ధీకరణ త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు ప్రాంతాలలో నిర్వహించిన సర్వే వివరాలను ఆన్ లైన్ ఎంట్రీ పకడ్బందీగా ఎటువంటి పొరపాట్లు జరగకుండా చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్ , అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఉద్యోగం సాధించిన పేదింటి యువకుడు..

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**



గుర్రంపూడ్ మండలం కొప్పోలు గ్రామానికి చెందిన నల్లబోతు సైదులు, చంద్రమ్మ ల కుమారుడు నల్లబోతు శివ మంగళవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల లో ఎస్ జి టి ఉద్యోగం సాధించాడు. శివ వాళ్ళ అమ్మ నాన్న వ్యవసాయం,కూలిపని చేసుకుంటూ చాలా కష్టపడి చదివించారు. వాళ్ళ కష్టాన్ని చూసి వారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండ ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ద్యేయంగా ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఉపాధ్యాయ వృత్తిపై ఉన్నటువంటి గౌరవం,మక్కువతో పక్కాప్రణాళిక చేసుకోని పట్టుదలతో చదివి టీచర్ ఉద్యోగం సాధించి నేటి తరం యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. ఈ ఉద్యోగం సాధించడంలో తనకు సహకరించిన తల్లిదండ్రులకు, భార్య జ్యోతి కి, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. టీచర్ ఉద్యోగం సాధించిన శివకి కుటుంబసభ్యులు,బంధుమిత్రులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# షేర్ హెూల్డర్స్ పిల్లలకు ప్రతిభా పురస్కారాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



సిటిజన్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చౌటుప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పది మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 95% మార్కులు సాధించిన షేర్ హెూల్డర్స్ పిల్లలకు బుధవారం ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ కెవి సుబ్బయ్య మాట్లాడుతూ సిటిజన్ సొసైటీ ఆరు రాష్ట్రాలలో 42 శాఖల ద్వారా 4150 కోట్లకు పైగా వ్యాపారం చేస్తున్నారు గత ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు 18 శాతం డివిడెంట్లు చెల్లించినట్లు చెప్పారు 27 ఏళ్లుగా పదవ మరియు ఇంటర్మీడియట్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన షేర్ హెూల్డర్స్ పిల్లలకు పురస్కారాలు అందించినట్లు చెప్పారు. 2023- 24 సంవత్సరంలో తొమ్మిది మంది పిల్లలకు పదివేల నగదు మరియు ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ జే.పూర్ణయ్య సిబ్బంది సిహెచ్. రాహుల్ కే. కౌశిక్,కే.కృష్ణ,పి.పద్మ పాల్గొన్నారు.

# సాగర్ కాల్వ గల్లంతులో బిగ్ ట్విస్ట్.. ప్రమాదంగా చిత్రీకరించిన భర్త

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:**
**నల్లగొండ జిల్లా:అక్టోబర్09:**



భార్యను సాగర్ ఎడమ కాలువలో తోసేసి ప్రమాదకరంగా జరిగిందని చిత్రీకరించిన ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలంలో చోటుచేసుకుంది. వేములపల్లి మండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ పై అనుమానం పెంచుకొని ఆమెను తన బైక్ పై రావులపెంట గ్రామ శివారులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి వద్దకు తీసుకొని పోయి అక్కడ ఆమెను బలవంతంగా కాలువలోనికి నెట్టివేసి చంపిన ఆమె భర్తను పోలీసులు అరెస్టు చేశారుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రావువారిగూడెం గ్రామానికి చెందిన పేరబోయిన సైదులు సుమారుగా 16 సంవత్సరాల క్రితం మిర్యాలగూడకు చెందిన కుమ్మరి అనూష అనే అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వారికి ఒక కొడుకు, ఒక కూతురు సంతానం కలిగినారు. అనూష ప్రస్తుతం రావువారిగూడెంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేయుచు కామేపల్లి అంగన్వాడి సెంటర్ కు ఇన్చార్జి కూడా పనిచేయుచున్నది.

ఆమె భర్త నేరస్తుడు సైదులు గత కొన్ని రోజులుగా ఆమెను అనుమానిస్తూ పలుమార్లు ఆమెను కులం పేరుతో తిడుతూ,కొడుతూ, వేధించాడు. ఈ విషయంలో ఆమె కుటుంబ సభ్యులు పెద్దమనుషులతో కూడా పలుమార్లు పంచాయతీలు కూడా చేసి అతనికి హెచ్చరించి చెప్పినప్పటికీ అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు.ఆమె పై అనుమానంతో ఒక పథకం ప్రకారం.. ఈనెల 5వ తేదీన సాయంత్రం చీకటి పడే సమయంలో అతడు ఆమెను కామేపల్లి నుండి తన బండి పై ఎక్కించుకొని గొడవలు పడుతూ వస్తున్న క్రమంలో రావులపెంట గ్రామ శివారులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి వద్దకు తీసుకొని పోయి అక్కడ బండి ఆపి ఆమెను చెంపపై కొట్టి బలవంతంగా కాలువలోనికి నెట్టివేసి చంపి ఎవ్వరికీ తనపై అనుమానం రాకుండా తన బండిని కూడా తానే కాలువలో పడవేసి అనంతరం అతడు కాలువలోకి దూకి ఈదుకుంటూ బయటకు వచ్చి ప్రమాదషవత్తు కాలువల్లో పడి చనిపోయినట్లు నమ్మించే యత్నం చేసాడుమంగళవారం మృతురాలి శవం పొనుగోడు రిజర్వాయర్ పక్కన గల చిన్న చెరువులో తేలినది.ఇట్టి కేసుల్లో నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూలర్ సిఐ వీరబాబు, వేములపల్లి ఎస్సై డి. వెంకటేశ్వర్లు, మాడుపల్లి ఎస్సై కృష్ణయ్య, మరియు వారి సిబ్బంది నేరస్తుడిని అరెస్టు చేయడం జరిగింది.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నమయ్య రాము ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నమయ్య రాము అన్నారు. 24వ వార్డు లో అన్నదానం దాత అన్నమయ్య రాము ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి శ్రీనివాస్, శ్రీను, సైదులు, నాగయ్య, దుర్గాప్రసాద్, సతీష్, సన్నీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలి. శివంపేట ఎస్సై.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 09:



బతుకమ్మ దసరా పండుగలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని శివంపేట మండల ఎస్సై మహిపాల్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మహిళలు బంగారు ఆభరణాలు వేసుకొని బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్న సందర్భంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం సేవించి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనవద్దని, ఎలాంటి గొడవలు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్
మంచిర్యాల జిల్లా



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న టాస్క్ ఫోర్స్ సిబ్బంది వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా మహారాష్ట్ర కి తరలిస్తున్న 26 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ టీఎస్19 టి ఏ 1993 నంబర్ గల టాటా ట్రాలి ను స్వాధీన పరుచుకొని స్వాధీనపరుచుకున్నారు కట్టుబడిన నిందితులుధరణి సంతోష్ . డ్రైవర్, గ్రామము, కోటపల్లి . స్వాధీ పరుచుకున్న వాటి వివరములు :పిడిఎస్ రైస్ 26 క్వింటాళు ు వాటి విలువ సుమారు రూపాయలు 1,01,480/-తదుపరి విచారణకి రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఇ-పాస్ వెట్ సైట్ నందు మార్పులు... షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నాగైలేశ్వర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

2024-25 విద్యా సంవత్సరమునకు గాను కరీంనగర్ జిల్లాలోని అర్హులైన ఎ.సీ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనముల నమోదుకు సంబంధించి నూతన విధి విధానాలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇ-పాస్ వెట్ సైట్ నందు మార్పు చేయడం జరిగింది. దీని ప్రకారం ప్రతి అర్హుడైన విద్యార్థి యొక్క పేరు యస్.యస్.సి మెమోలో ఉన్న విధంగానే ఆధార్ నందు ఉండాలి. విద్యార్థి యొక్క ఆదాయ పరిమితి రూ.2,00,000/- నుండి రూ.2,50,000/- లకు పెంచడం జరిగింది. ఇ-పాస్ వెబ్ సైట్ లో నమోదు ప్రక్రియ మొదటగా విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్ నందు యెస్.యెస్.సి వివరాలు మరియు ఆధార్ కార్డ్ వివరాలతో సరిపోలిన తర్వాత మాత్రమే తాత్కాలిక 12 అంకెల ఇ-పాస్ ఐ.డి ఇవ్వబడుతుంది. ఒకవేళ విద్యార్థి యొక్క యస్.యస్.సి మెమోలో పొందు పరిచిన వివరాలు ఆధార్ వివరాలతో సరిపోనియెడల దగ్గరిలోని మీసేవ కేంద్రం లొ ఆధార్ వివరాలు సరిచేసుకొనవలెను. తదుపరి అట్టి ఇ-పాస్ ఐ.డి నెంబర్ తో దగ్గరిలోని మీసేవ కేంద్రం వద్ద బయో మెట్రిక్ వేయవలసి ఉంటుంది. బయో మెట్రిక్ అనంతరం విద్యార్థి దగ్గరిలోని ఇంటర్నెట్ సెంటర్ ను సంప్రదించి పూర్తి స్థాయి నమోదు ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత ధృవ పత్రాలు జతపరచి సంబంధిత కళాశాలలో సమర్పించవలెను. ఇట్టి విషయమై ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాల ప్రధానాచార్యులు వారి కళాశాలలోని విద్యార్థినీ, విధార్థులకు ఈ నమోదు ప్రక్రియ పైన అవగహన కల్పించగలరు.

సం/-(%వీ%.నాగైలేశ్వర్)
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పెద్దపల్లి జిల్లా

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

దేవి నవరాత్రులను పురస్కరించుకొని కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్న హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మందుల శంకర్ దంపతులు





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్న హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మందుల శంకర్‌పుణ్య దంపతులు వారి కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గాదేవి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామంలోనీ ప్రజలంతా సుఖ సంతోషాలతో,సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పాత యాప్ ను పునరుద్ధరించాలి

హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది
సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ ప్రభుత్వం ధరణి పాత యాప్ ను పునరుద్ధరించాలని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వ ని కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆన్లైన్లో ధరణి పాత యాప్ తీసివేయడం వల్ల పాత మోటేషన్ ఆన్లైన్లో రావడం లేదన్నారు. ధరణి పాత డిజిటల్ యాప్ ను ప్రభుత్వం పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ ఆర్ ఎస్ కోసం తెలంగాణ ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు పదివేల చొప్పున చెల్లించారని గుర్తు చేశారు. ఎల్ఆర్ఎస్ స్ కు సంబంధించిన ఆ యాప్ ను ప్రభుత్వం ఆన్లైన్ నుండి తీసివేయడంతో ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గతంలో అధికారులు ఎల్ఆర్ఎస్ లో సర్వే నెంబర్లు, విలేజ్ పేర్లు తప్పుగా నమోదు చేశారని వాటిని కూడా ఎల్ఆర్ఎస్ ద్వారా ఆన్లైన్ అప్లోడ్ చేసుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు .రాష్ట్రంలో హైడ్రా మూలంగా రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని అన్నారు .రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవనం కొనసాగించే ఎంతోమంది రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు .ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం హైడ్రాతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని వాపోయారు. స్వయంగా అధికారులే రాష్ట్రంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కు సెప్టెంబర్ నెలలో ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు. హైడ్రాతో రిజిస్ట్రేషన్లు శాతం తగ్గిపోయి స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ గిరిశం పట్టేటీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు స్కూటర్ల అందజేత... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు స్కూటర్ల అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, సఖి కేంద్రాలకు స్కూటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని బాధిత మహిళలకు మెరుగైన సేవలు మరింత వేగవంతంగా అందెందుకు మహిళా, శిశు , దివ్యాంగుల సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న 31 మంది ఐసిడిఎస్ సూపర్వైజర్లకు ఒకటి చొప్పున, జిల్లాలో ఉన్న సఖీ కేంద్రానికి 3 , మొత్తం 34 స్కూటర్లను 20 వేల రూపాయల డౌన్ పేమెంట్ కలెక్టరేట్ నిధుల నుంచి చెల్లించి పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , ఏ.ఓ.శ్రీనివాస్ సి. డి.పి.ఓ. లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు ట్రోఫీలను అందజేసిన సబ్బని వెంకట్.

క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన టీం లకు బహుమతులు ప్రధానం చేసిన సబ్బని..
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



శాతవాహన విశ్వవిద్యాలయం దివంగత క్రికెట్ కోచ్ లవణ్ కుమార్ స్మారకార్థం నిర్వహించిన హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ ట్రోఫీ ఈరోజు ముగిసింది. ఈ ఒక టోపీలో గెలుపొందిన విజేతలకు ప్రముఖ సామాజికవేత్త వెంకట్ మొదటి విజేతగా నిలిచిన జట్లకు నగదు రూపంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్బని వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని క్రీడల్లో చురుగ్గా రాణించాలని అన్నారు. విద్యార్థులు 10 రోజులపాటు ఎంతో ఉత్సాహంతో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల యువకులు పాల్గొనడం మంచి పరిణామామని ఈ ఒక ట్రోఫీని ఆదర్శంగా తీసుకొని అన్ని మండలాల్లో యువకులు మ్యాచులు నిర్వహిస్తే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని సబ్బని వెంకట్ భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ మ్యాచ్ కండక్ట్ చేసిన ఆర్గనైజర్స్ ను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## డీఎస్సీ2024లోఉద్యోగంసాధించినచాగాపురం వాసి.

పజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లా ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామానికి చెందినకురువరాముడు(ఆటోడ్రైవర్)లక్ష్మీదేవి(పొలంపనిచేసే)దంపతులకుజన్మించిన,కురువఎల్లప్ప డీఎస్సీ 2024 లోసెకండ్రేడ్,టీచర్,ఉద్యోగానికిసెలెక్ట్అయ్యాడు. ఈయనవిద్యాభ్యాసమంతా,చాగాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్,ఉన్నతపాఠశాలనందు1వతరగతినుండి 10 వ తరగతి వరకు గవర్నమెంట్ స్కూల్ లో చదివాడు. ఇతనుప్రస్తుతంగ్రామంలో గల ఆదినారాయణ ప్రైవేట్,పాఠశాలలోఉపాధ్యాయునిగాపనిచేస్తూ, 2024 డీఎస్సీలో ఉద్యోగం సాధించడం పట్లతోటిఉపాధ్యాయులు,మిత్రులు,తల్లిదండ్రులుకృతజ్ఞతలుతెలియజేస్తూ,ఆనందం వ్యక్తం చేశారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి పంట కొనుగోలు చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన

## సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**





ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు గల వరి పంటను మాత్రమే కొనుగోలు చేయాలని, ఎవరి దగ్గర నుంచి ఎటువంటి ఒత్తిడి వచ్చిన నాణ్యతలేని పంట కొనుగోలు చేయవద్దని కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలని అన్నారు. కొనుగోలు చేసిన పంటకు చెల్లింపులు రైతులకు 48 గంటల్లో జరరుగుతాయని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో అక్టోబర్ 16 నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.వాతావరణ శాఖ సూచనలు గమనించాలని, ఈ అంశాన్ని రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు సంచులకు రెడ్ ట్యాగ్ వేయాలని అన్నారు. అక్టోబర్ 15 నుంచి 20 వరకు ప్రతి మండలానికి ముందుగా 2 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పంట దిగుబడుకు ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని లేనిపక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని , ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారి ఆదేశించారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వత్తులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన గన్నీ బ్యాగులను నాణ్యత తీసుకునే ముందే పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. వరి పంట కొనుగోలు సమయంలో వరి రకం (సన్న, దొడ్డు), తేమ శాతం, శుభ్రం చేశారా వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. వరి పంట నాణ్యత ప్రమాణాలు మనం రిజిస్టర్ లో స్పష్టంగా రాసుకోవాలని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులను పూజించడం మన తెలంగాణ గొప్ప సంస్కృతి జిల్లా ఎస్పీ

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఎస్పీ సతీమణి శ్రీమతి అపర్ణ మేడం కుమార్తె ఉత్సవంగా పాల్గొన్న మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది మరియు పోలీస్ కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి బతకమ్మ సంబరాలు ప్రారంభించారు వనపర్తి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలలో కోలాటలు మరియు బతుకమ్మఆడి అందరిలో ఉత్సవాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసువారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు.'బతుకమ్మ' బతుకుని కొలిచే పండుగ. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం మన తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. మరియు తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. మరియు బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈపాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారని తెలిపినారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, కృష్ణ కిషోర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్,అప్పలనాయుడు,, హెచ్ టి యు ఎస్సై, అంజద్ జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, మహిళ పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవాని పూజ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా

# మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్:09 హైదరబాద్









భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ కి గిరిజన రాష్ట్ర మోర్చ మహిళ కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ కి జై మాత ది నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున ఆహ్వానించిన శివకుమార్ కి రఘువీర్ కి లలిత్ భాయ్ కి సంతోష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు,రాగి సత్యనారాయణ , రోహిత్ ,రమేష్ , రాజు సింగ్ ,మహేష్ కుమార్,కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించటానికి బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించటానికి బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన మహిళా సిబ్బంది తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి తీసుకొచ్చారు. తీరొక్క పువ్వులతో, పసుపు కుంకుమలతో అలంకరించిన బతుకమ్మలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ స్థానిక సంస్థలు), నగేష్ రెవెన్య లతో కలిసి బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆటపాటలతో ఐ .డి. ఓ.సి ప్రాంగణం పలకరించే విధంగా ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ





తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రత్యేకతనుసంతరించకుందన్నారు. మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే కార్యక్రమం బతుకమ్మ పండుగని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గుర్తింపుగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలు మనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చక్కటి బతుకమ్మలను తయారు చేసిన వారికి బహుమతి ప్రదానం చేశారు. బతుకమ్మ సంబరాలను వచ్చే సంవత్సరం మరిత ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలకు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంబురాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ పీడీ ఉమాదేవి, డిఎస్సీడిఓ నుషిత, జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, ఇతర జిల్లా శాఖల అధికారులు, మెప్మా సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది. ఇతర మహిళా ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రపంచ విప్లవకారుడు చేగువేరా

# నేటి యువతరానికి స్ఫూర్తి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: అక్టోబర్ :09 నల్గొండ జిల్లా



ప్రపంచ విప్లవకారుడు చేగువేరా నేటి యువతరానికి స్ఫూర్తి అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు హాలియా, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమీటి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో చేగువేరా 58వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించివిప్లవ జోహార్లు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా ఎవరికీ అన్యాయం జరిగినా స్పందించడానికి సిద్దం గా వుండాలని చెప్పిన మాట లను నేటి యువతరం గుర్తు చేసుకోవాలని అన్నారు.చేగువేరా వైద్య వృత్తిలో మరియు ఇంజనీరింగ్ విద్య లో పట్టా పుచ్చుకొని బహు భాషలలో అనార్గలకంగా మాట్లాడే ప్రావీణ్యం రచయితగా, కవిగా, రాణించిన వ్యక్తి చేగువేరా అన్నారు. ఒకే దేశంలో పుట్టిన చేగువేరా ఒక దేశం లో విజయం సాధించి మరోక దేశంలో మరణించిన వ్యక్తి చేగువేరా నేటి యువతకు ఆదర్శంగా నిలబడాలంటే ఎన్నో గొప్ప సేవలు చేసిన వ్యక్తి చేగువేరా అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచినప్పుడె చేగువేరా ఆశలని సాధించగలం అని అన్నారు. చేగువేరా అందించిన స్ఫూర్తితో నేటి యువత విద్యార్థుల లోకం ముందుకు సాగాలని చేగువేరా మరణించిన అతని ఆశయ సాధన కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అనునిత్యం విచారణ సంస్థలు పరిష్కరించడంలో విద్యార్థి ఛాంపియన్ సంఘంగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అనుముల మండల కమిటీ సభ్యులు చందు,జానీ,వర్షిత్, ఈశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గాధిర్యాల్ లో ఘనంగా బతుకమ్మ పండగ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 9





మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్ గ్రామపంచాయతీలో బుధవారం బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా గ్రామంలోని చిన్న పెద్ద తేడ లేకుండాఅందరూ కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో తంగేడు గునుగు ,బంతి, చెమంతి, కట్ల, సంపెంగ ,మల్లె, మందార, తామర, గులాబీ, గన్నేరు, వంటి తీరొక్క పూలతో చక్కగా బతుకమ్మను పేర్చారు. గ్రామంలోని మహిళలంతా కలిసి పాఠశాల ప్రాంగణంలో గౌరమ్మకు ప్రత్యేక పూజలు జరిపి బతుకమ్మ పండుగ సంబరాలను తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ జానపదాలు పాడుతూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ బేగ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా కుల మత ప్రాంత విభేదాలకు అతీతంగా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ పండుగ అని బంధాలను,అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పేది బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పువ్వులను ప్రకృతిని పూజించే ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సవిత ,అంజమ్మ, విబీకేలు వెంకటమ్మ, నిర్మల, అంగన్వాడీ ఆయాలు సత్యమ్మ, శమంత, ఆశా వర్కర్లు శీలం లక్ష్మి, నీరటి లక్ష్మి, డ్వాక్రా మహిళలు చిన్నారి బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీ భూ కుంభకోణంలో అనుముల

# తహసీల్దార్ వజ్రాల జయశ్రీ అరెస్ట్

14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలో భారీ ప్రభుత్వ భూ కుంభకోణం చోటు చేసుకుంది ఈ కుంభకోణంలో గతంలో హుజూర్ నగర్ తహసీల్దార్ గా పని చేసిన వజ్రాల జయశ్రీ మరియు ధరణి ఆపరేటర్ జగదీష్ ప్రధాన సూత్రదారులు. హుజూర్ నగర్ మరియు బూరుగడ్డ గ్రామాల రెవెన్యూ పరిధిలో 36.23 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర వ్యక్తుల పేర్లపై అక్రమంగా మార్పిడి చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడిన అప్పటి తహసీల్దార్ వజ్రాల జయశ్రీ, కంప్యూటర్ ఆపరేటర్ జగదీష్ లను 220(బి),406,409,420,467,468సెక్షన్ల క్రింద అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగినది. హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం 2019 నవంబర్ నుండి 2020 ఫిబ్రవరి మధ్యకాలంలో అప్పటి హుజూర్ నగర్ తహసీల్దార్ వజ్రాల జయశ్రీ ధరణి కంప్యూటర్ ఆపరేటర్ జగదీష్ ఇద్దరు ఉన్నతాధికారులకు తెలియకుండా అక్రమంగా బురుగడ్డ రెవెన్యూ పరిధిలో 16.30 గంటల భూమిని పచ్చిపల ప్రియాంక పేరున, 4.38 ఎకరాల భూమిని జగదీష్ అక్క మడిపల్లి స్వప్న పేరున మరియు హుజూర్ నగర్ రెవెన్యూ పరిధిలో గల 14.36 గంటల భూమి తల్లి ప్రియాంక పేరున ప్రభుత్వ భూమిని (మొత్తం 36.23 ఎకరాలు, విలువ 1,56,24,437.5/- ) %×ూ=మీా% పోర్టల్ ద్వారా బాధలాయించి చేసి 14,63,004/ రూపాయల రైతు బంధు సొమ్ము లబ్ధి పొందినట్లుగా విచారణలో తెలినందున ఇరువురిని బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకుతహసీల్దార్ వజ్రాల జయశ్రీ, ధరణి కంప్యూటర్ ఆపరేటర్ జగదీష్ లను హుజూర్ నగర్ పోలీసులు స్థానిక సబ్ జైలుకు తరలించారు.

# అంబాభవాని సేనా ఆధ్వర్యంలో అన్న దానం.







కామారెడ్డి /రామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. అక్టోబర్. 09.24.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామం లో అంబా భవాని సేన ఆధ్వర్యంలో. అన్న దానం కార్యక్రమం లో. అంబా భవాని సేన యూత్ సభ్యులు. మాల వేసుకున్న భవాని మాత సేనా స్వాములు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బతుకమ్మ స్ఫూర్తితో ఇండ్ల స్థలాలు సాధించుకుంటాము

## మల్లుస్వరాజ్యం కాలనిలో బతుకమ్మ సంబరాలు

## సుంచు విజేందర్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధి మల్లు స్వరాజ్యం కాలనీలో గుడిసవాసులు నిరుపేదలు బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం పెరగనిద్దాం చదవనిద్దాం బ్రతకనిద్దాం ఎందగనిద్దాం అని అన్నారు.ఈ దేశంలో ప్రతి 10 నిమిషాలకు ఒకసారి ఆడపిల్లలపై మహిళలపై దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కువగా మహిళలపై ఆడపిల్లలపై దాడులు అఘాయిత్యాలు జరుగుతున్నాయి అన్నారు. మహిళలపై దాడులు చేసిన వారిని శిక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. మన దేశంలో బతుకమ్మ పండగ కులాలకు అతీతంగా ఐక్యతను చాటుతూ జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బతుకమ్మ స్ఫూర్తితో ఇళ్ల స్థలాలను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఆయన వెంట భూ పోరాట కన్వీనర్ పర్వతం నరసింహులు బాలరాజు కర్ణాకర్ ఇంజ ఎల్లయ్య కనకయ్య నరసింహస్వామి రవి కిష్టయ్య తదితరులు ఉన్నారు



# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు

## ఎస్ఐ ని సన్మానించిన జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హమీద్ ను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య బాపురెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ అల్వాల ఎల్లయ్య ఆముదాల మల్లారెడ్డి , దిడిగా రమేష్ పాల్గొన్నారు.





## మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ప్రజా గొంతుక /జనగామ**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటలో మహిళలు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పాల్గొన్నవారు మహిళా విభాగం అధ్యక్షురాలు బడికే ఇందిరా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీరెడ్డి ,జనగామ మండల అధ్యక్షురాలు జయ, పట్టణ అధ్యక్షురాలు అనిత, సుమలత, లక్ష్మి ,రేణుక ,శ్రీలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగ కు సౌండ్ బాక్స్ లు అందజేత

**ప్రజా గొంతుక బచ్చన్నపేట**

బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు సౌండ్ బాక్సులు అదే గ్రామానికి చెందిన తేలు అంజయ్య అందజేశారు. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ. పెద్దమ్మ గుడి వద్ద. గ్రామంలోని ప్రధాన కూడలిలో మూడు విలువైన సౌండ్ బాక్సులు మహిళలకు అందజేశారు. బాక్సులు అందజేసిన తేలు అంజయ్యకు గ్రామంలోని మహిళలు కృతజ్ఞతలు తెలిపారు

## దుర్గామాత సేవలో అనిల్ రెడ్డి దంపతులు

### ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో జరుగుతున్న శ్రీదుర్గాదేవి నవరాత్రి వేడుకలకు మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు హాజరై పూజలు చేశారు.అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని, మండల ప్రజలకు అమ్మవారి ఆశీర్వాదం ఎప్పటికి ఉండాలని వేడుకున్నారు.



## భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఎల్ఈడీ లైట్లు వితరణ

**ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**



భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో కెవిఎం బజార్ ప్రజల విజ్ఞాపన మేరకు ఐదు ఎల్ఈడి లైట్లను భాగం రాకేష్ వితరణగా అందజేశారు. తమ కోరిక మేరకు ఎల్ఈడి లైట్లను అందజేసిన భాగం సేవా ఫౌండేషన్ వారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవ ఫౌండేషన్ తరపున గతంలోనూ ఆళ్ళపాడు, బోనకల్, గోవిందాపురం ఎల్ గ్రామాలలో ఎల్ఈడి లైట్లను వితరణగా ఇచ్చారు. నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మంద లక్ష్మయ్య మర్రి అప్పయ్య మరీదు సైదులు వెంకయ్య గుడిద రామారావు మంద గోపి మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలి...

### పోత్కపల్లి ఎస్సై జి.అశోక్ రెడ్డి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

బతుకమ్మ దసరా పండుగలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఓదెల మండల ఎస్సై జి. అశోక్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ,,మహిళలు బంగారు ఆభరణాలు వేసుకొని బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్న సందర్భంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం సేవించి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనవద్దని, ఎలాంటి గొడవలు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



**బచ్చన్నపేట మండల ప్రజలకు, మహిళలకు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు , నాయకులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు**

**ఇమ్మడి చైతన్య జితేందర్ రెడ్డి**

## ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం

## పొన్నగంటి కృష్ణయ్య

**ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:**




ప్రజలకు సేవ చెయ్యడమే నా జీవితానికి నిజమైన సార్ధకం అని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తవక్లాపూర్ మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య అన్నారు.బుధవారం డిండి మండలం తౌక్లపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకుల కార్యకర్తల, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో కృష్ణయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అలివేలు కృష్ణయ్య దంపతులు కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషుల నడుమ కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యకర్తలు,అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువా కప్పి,ఘజా మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా ఆపదలో ఉన్నారంటే ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నానని ఆయన అన్నారు ముమ్ముందు ఇంకా ప్రతి ఒక్కరికి అండగా ఉండి ఆపద సమయంలో ప్రజలకు తమకున్న దాంట్లో సహాయం చేసి ఆ కుటుంబాలకు అభయం అందిస్తానని అప్పుడే నిజమైన సంతోషం లభిస్తుందని ఆయన అన్నారు. తౌక్లపూర్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.జన్మదిన వేడుకల కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పథకము క్రింద చేసిన పనులను పరిశీలన..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం వారు మండలములోని పొత్కపల్లి మరియు గుంపుల గ్రామములో పర్యటించడము జరిగిందని పర్యటనలో భాగముగా ఎన్ఎల్ఎం టీం వారు గ్రామ పంచాయతీ రికార్డులు, 2022 నుండి వచ్చిన ఫండ్స్ వివరములు, ఈజీఎస్ పథకము క్రింద చేసిన పనులను పరిశీలించి నేమ్ బోర్డు ఉన్నాయా లేదా అని తనఖీ చేసినారు.మహిళా సంఘముల ద్వార ఎంత ఋణములు పొందిన్నారు వాటి ద్వార ఎం చేసినారు, 2 గ్రామములో ఎంత మంది పెన్షన్ పొందుచున్నారు. ఎన్ని జాబ్ కార్డులు వున్నాయి వంటి వివరాములు మీద గ్రామాలో పర్యటించి వాటి వివరములు సేకరించడము జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో సీవీ బాలమురళి ఎన్ఎల్ఎం సునీల్.ఎస్ కె ఎన్ఎల్ఎం యం.తిరుపతి, ఎంపీడీఓ, రాఘవులు,జిల్లా ఎస్బిఎం అధికారి కొమురయ్య, విజిలెన్స్ అధికారి ఎస్ రమేష్. ఏపీవో. బి.శ్వేత ఈసీ జనార్ధన్, టిఏ తిరుపతి నాయక్. టి ఏ కుమార స్వామి పంచాయతీ కార్యదర్శి, రాకేష్ వర్మ, పంచాయతీ కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ,దసరా శుభాకాంక్షలు



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

ప్రకృతిని ఆరాధిస్తూ.. తీరొక్క పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు .తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరా ప్రత్యేకమైనది,విజయానికి చిహ్నమైన దసరా విజయదశమి సందర్భంగా ప్రజలకు బతుకమ్మ పండుగ,దసరా శుభాకాంక్షలు తెలిపారు.మీ పనుల్లో నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని,ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు మహిళలకు ,సోదరిమణులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు బతుకమ్మ ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోత్కపల్లి లో ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం...

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని శ్రీ రాజగోపాల స్వామి మరియు భవాని సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా దుర్గ భవాని కమిటీ ఆధ్వర్యంలో పుల్లూరు పృథ్వీరాజ్ సహకారంతో నేడు కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కుంకుమ పూజ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలతో ఆర్ధితో దుర్గమ్మను పూజించారు.


"తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీక ..
మన ఆడ బిడ్డల ఆత్మ గౌరవాన్ని చాటే పూల వేడుక.. !"
తెలంగాణ ఆడ బిడ్డలందరికి
జనగామ నియోజక వర్గ ప్రజలకు , పెంబర్తి గ్రామ ప్రజలకు
బతుకమ్మ
దసరా
పండుగ శుభాకాంక్షలు
పాశం రాజిరెడ్డి, బారాస సీనియర్ నాయకులు,పెంబర్తి


కళ్ళెం గ్రామ ప్రజలకు మరియు బంధుమిత్రులకు సద్దుల బతుకమ్మ, దసరా మరియు దీపావళి
శుభాకాంక్షలు
జై భీం ఫౌండేషన్ - కళ్ళెం